# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.


## బాహువు (The Arm)


జాయిసీ మోరిస్ By Joyce Morris


తండ్రియైన దేవుడు మనతో మాట్లాడుతున్న మాటలు రాను రాను శక్తివంతమగుచున్నవి. వాటిని మనము జీర్ణించుకుని మన జీవితాలకు వాటిని అన్వయించుకోవాలి. మన జీవితాలలో ప్రతి భాగమునందు ఆయన చొరవ చేసుకుని ఆయన కిష్టము లేని వాటిని దహించునట్లు మనము ఆయనను అనుమతించ వలెను.

అద్భుతమైన దేవుని నేను స్తుతించు చున్నాను. లోకములో జరుగుచున్న సంభవాలు వాటి యొక్క ఉద్దేశ్యాలు అర్ధం చేసుకొనే శక్తినిచ్చిన మన దేవుడు ఎంతైనా నమ్మదగినవాడు. క్రీస్తునందు సత్యమును గ్రహించుట మనకెంతో అవసరము. ప్రస్తుతము మనము ఉన్న గడియలు గూర్చి అర్ధము చేసుకొనేటట్లు దేవుడు అవసరమైన సహాయాన్ని కొనసాగించు చున్నాడు. మనము చాలా క్లిష్టమైన, ప్రాముఖ్యమైన కాలములో ఉన్నాము. దేవునితో ఉన్నవారికిది అద్భుతమైన దినము కాని దేవుని గురించి, సత్యమును గురించి సరియైన అవగాహన లేక దేవుని వెదికే వారికి ఆయన ఇచ్చు జ్ఞానమును గురించి తెలియని వారు విచారించు కాలము.

ఈ రోజు ఆయన నాకిచ్చిన మాట చాచబడిన దేవుని బాహువు(ఆయన చేయి), ఈ రోజు దీనిని గురించి మీకు బోధించు చున్నాను, ఎందుకనగా ప్రస్తుతము ఇరాక్‌లో జరుగుచున్న వాటితో సంబంధము కలిగి ఉన్నందున మనము ఎలాంటి దినములో ఉన్నామో తెలుసుకోవడము మనకు అత్యంత ప్రాముఖ్యమైనది. ఎందుకనగా మనమే ఆయన బాహువుగా ఉన్నాము. మనము దేవుని బాహువు. దేవుడు తన బాహువు యేమి చేస్తుందో మనము తెలుసుకొని దానిని కొనసాగించి, లోకము అంతా చూచులాగునను ఆయన బాహువు ద్వారా ఏది చేసి ముగించునో దానిని తప్పకుండా మనము తెలుసుకోవాలి.

మేము ప్రభువును గురించి మాట్లాడాలనుకుంటున్నాము. ఎందుకంటె ఆయనే దేవుని బాహువు గనుక ఆ బాహువు చేసే, చేయబోయే రకరకాల పనుల గురించి వివరించబోతున్నాను. బాహువు రకకాలుగా ఎలా పనిచేస్తుందో అవగాహన చేసుకోవడం చాలా ప్రాముఖ్యమైన విషయం. మనము ఆయన బాహువు అయినప్పుడు ఈ సృష్టి మరియు దేశాలకొరకు మన చేతులు చాపవలసి ఉంది. అద్వితీయ దేవుని బాహువు సర్వసృష్టిమీద ఉండి ఆయన జ్ఞానమును బట్టి ఆశ్చర్యపడేలా చేస్తుంది. అయితే కనపిస్తున్న ఈ సర్వసృష్టి అంతా నశించిపోవుటకు సిద్ధమవుతున్నది అనే విషయము తెలుసుకొని నిన్ను నీవు ఆయన యెదుట తగ్గించుకొని ఆయన సృష్టిపై ఆయనకు గల దయను అర్ధం చేసుకోగలవు.

నేను యెషయా గ్రంధంలోనికి వెళ్లి ఆ కాలములో ప్రవక్త పలికిన ప్రశ్నను గుర్తుచేసుకున్నాను. యెషయా 53: 1 "మేము తెలియచేసిన సమాచారము యెవడు నమ్మెను? యెహోవ బాహువు యెవనికి బయలుపర్చబడెను''. ఈ సమాచారము యెవరు నమ్మెను? యేసు దేవుని రాజ్యమును గూర్చిన పూర్తి వివరణ ఇవ్వడానికి ముందుకు వచ్చినప్పుడు, ఎంతమంది ఈ సమాచారమును నమ్మారు? వాక్యము ప్రత్యక్షపరచబడెను అనగా, ముసుగు తొలగించుటకు,

ప్రచురించుటకు, ప్రదర్శించుటకు, ప్రజల ముందు పెట్టుటకు కొంతకాలము మరుగు చేయబడునని అర్థము. అవి మరుగు చేయబడెను. యేసు 30 సంవత్సరములు మరుగు చేయబడెను. దేవుడు తన మొదటి కుమారుని మరుగుపరచెను. ఆయన యెవరో యెవరికి తెలియదు. ఆయన ఈ లోకమునకు వాక్యమై ఉన్నాడు. ఎవరికి అప్పుడు అర్థము కాలేదు. ఆయనను గురించి చాలా ప్రవచనాలు ఉన్నాయి. ఇలా జరుగుతుందని ప్రజలు దాని నెరవేర్పు కోసం ఎదురు చూస్తున్నారని చాలా ప్రవచనాలు ఉన్నాయి. ఈయన తొట్టిలో శిష్యునిగా ఈ లోకానికి వచ్చి ఎదిగి పరిపక్వత పొందాడు. అలా పరిపూర్ణత పొందడానికి 30 సంవత్సరాలు పట్టిందని మనకు తెలుసు. దేవుడు క్రీస్తును బహిరంగంగా ప్రదర్శించుటకు ప్రత్యేక సమయం కొరకు ఎదురు చూశాడు. ఆయన ద్వారా విమోచన, విడుదల, మరియు మనుష్యుల రక్షణ కలిగినది.

దేవుడు తన అద్వితీయ కుమారుని ప్రత్యక్షపరచడానికి సిద్ధపడినప్పుడు ఆయన ఒక ప్రకటన చేశాడు. అది యేసుక్రీస్తు బాప్తీస్మము పొంది నీటిలో నుండి వచ్చినప్పుడు "ఈయన నా ప్రియకుమారుడు, ఈయన యందు నేను ఆనందించు చున్నాను''. అని ప్రకటించాడు. అప్పటినుండి యేసు దేవుని బాహువుగా ముందుకు కొనసాగాడు. యేసు దేవుని కొనసాగింపుగాను, యేసు దేవుని స్వభావముగాను ఉన్నాడు. దేవుని బాహువు వివిధ పనులు చేస్తుంది. దేవునికున్న అన్ని గుణలక్షణాలను క్రీస్తు ప్రదర్శించాడని మనకు తెలుసు. ఆయన గుణ లక్షణాలలో ఒకటి కనికరము. ప్రభువు బాహువు ప్రజల కొరకు కనికరము కలిగి ఉన్నది. యేసు ప్రజలను చూచి వారిమీద కనికరపడెను. మొదటిలో శిష్యులు ప్రజలయెడల కనికరము కలిగియుండలేదు. వాక్యములో చూచినట్లయితే యేసుతో ఉన్న ప్రజలను శిష్యులు వారి యింటికి పంపించివేయాలని చూశారు. ఆ అరణ్యములో ఆ జనసమూహము ఆహారము లేకుండా ఉన్నారని తెలిసి, ప్రభువా ప్రజలను వారి వారి గృహములకు పంపించివేయండి. వారికి వడ్డించుటకు మనవద్ద చాలినంత ఆహారము లేదు. వారిని వారి వారి గ్రామాలకు పంపివేసి వారి ఆహారమును వారే సిద్ధపరచుకోమనండి. అయితే యేసు ఆ జనసమూహమునుచూచి కనికర పడి ఇలా చెప్పాడు, మనమే వారికి భోజనము పెట్టుచు న్నాము. మీరు వారికి భోజనము పెట్టుచున్నారు అని ప్రభువు అన్నాడు. ఈ విధంగా దేవుడు ఆయన కనికరాన్ని, దీర్ఘశాంతమును, సహనాన్ని, దయను, మంచి తనమును, దయాళుత్వమును తన కుమారుల పట్ల చూపించాడు.

మీరు దేవునిచే మరుగు చేయబడి ఉన్నారు. మీరు యెవరు అనే విషయము ప్రజలకు తెలియదు. దేవుడు నిన్ను ఎలా పిలిచాడు, ఏ ఉద్దేశ్యముతో ఏర్పాటు చేసుకున్నాడు అనే విషయాలు నీవు ప్రజలకు చెప్పనవసరం లేదు. దేవుని పిలుపు మాత్రం నీమీద ఉన్నది, అది నీ వయస్సుతో నిమిత్తం లేదు. యేసయ్య జీవితంలో కూడా దేవుని పిలుపు ఉంది, అది పరిపూర్ణము కాబడినది. దేవుని యేర్పాటులో, ఆయన సమ యంలో యేసయ్యను అయన అందరికి బయలు పరిచాడు. అప్పటి ప్రభుత్వాలు దేవుని మహిమ బయలుపరచబడటం చూడగలిగినవి. అప్పట్లో వారి మత పరమైన, ప్రభుత్వ పరమైన పరిస్థితులు తల్లక్రిందులైనవి. ఈ విషయంలో వారు ఏమీ చేయలేకపోయారు. దేవుడు తన కుమారుని ద్వారా మానవులకు ఆయన చేయవలసినదంతా చేసియున్న దానిని వారు ఆపలేకపోయారు.

యెషయా 53:1 లో వ్రాయబడినట్లుగా " ఆయన బాహువు యెవరికి బయలు పరచబడెను?'' యెవరికి ఆయన బాహువు బయలుపరచాడు? యెవరు ఆయన బాహువును ప్రదర్శించారు. దేవుని బాహువు అనగా దేవుని

ప్రభుత్వములోని భాగమై ఉండి, ఈ భూమి మీద క్రీస్తు క్రమమై ఉంది. యెషయా 53:2 లో చెప్పినట్లు "ఆయన లేత మొక్క వలెను ఎండిన భూమిలో మొలచిన మొక్క వలెను అతడు ఆయన యెదుట పెరిగెను''యేసుకు సురూపమైనను, సొగసైనను లేని కారణముగా ప్రజలు ఆయనను గుర్తించలేకపోయిరి. యేసుకు ఆచారాలు, సిద్ధాంతాలు లాంటివి యేమీ లేవు. తండ్రి ఏదైతే చెప్పియున్నాడో అది మాత్రమే ఆయన కలిగియున్నాడు. మానవునికి ఉండేటటువంటి నమ్మకాలు ఆయనకు లేవు. మతపరమైన రూపము ఆయనకు లేదు కాబట్టి ఆయన సొగసు లేనివాడుగా ఉన్నాడు. అయితే ప్రజల అలాంటివారిని ఇష్టపడరు. యెషయా 53:2 వచనము కొనసాగించినట్లయితే "(అతనికి సురూపమైనను సొగసైనను లేదు, మనమతని చూచి అపేక్షించునట్లుగా అతనియందు సురూపము లేదు)''. ఆయనకు ఈ లోకంతో ఎటువంటి సంబంధమూ లేదు అందుచేతనే ఆయన సొగసులేని వాడుగా ఉన్నాడు. ఆయన లోకంలోనే ఉన్నాడు కాని లోకానికి సంబంధించిన వాడు కాదు. అందుచేతనే దేవుడు మనందరిని లోకములోనుండి బయటకు తీసుకువస్తున్నాడు. ఎందుకు అనేది నేను మీకు చూపించాలని ఆశపడుచున్నాను, యెషయా 53:3 ''అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యుల వలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడుగాను మనుష్యులు చూడనొల్లని వాడుగాను ఉండెను అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నిక చేయకపోతిమి.''

మీరు క్రీస్తుతో కూడా నడచినట్లయితే మీరు కూడా తృణీకరించబడతారు. మీరు అనుభవించే ప్రతి తృణీకరణ కూడా దేవునికి అత్యధిక మహిమను తీసుకువస్తుంది. క్రీస్తు తృణీకరించబడి సిలువకు అప్పగించబడటం వలన దేవుని మహిమలోనికి ఆయన ప్రవేశించగలిగాడు. ఆ విధంగా తృణీకరించబడటం ద్వారా దేవుని మహిమలోనికి నీవు తీసుకురాబడతావు. నిన్ను తృణీకరించే వ్యక్తి నీకు ప్రియమైనవారు కావచ్చు. నీ కుటంబములోని వ్యక్తి కావచ్చు, నీ స్నేహితులు కావచ్చు. ఆయన మహిమలోనికి నిన్ను తీసుకురావ డానికి ఆయనే వీటన్నిటిని అనుమతించాడు. దేవుని రాజ్యము పనిచేసే విధానము ఇదే.

మోషే ఇశ్రాయేలీయులకు విడుదల కలుగజేయువాడుగా దేవుని చేత ఎన్నుకోబడ్డాడు. మోషే ఐగుప్తులో ఉన్నాడు. లోకములో జీవించాడు. ఆ సమయంలో మోషేకు ఫరో తండ్రిగా ఉన్నాడు. మోషేను ఆమె తల్లి ఎలా వదిలివేసిందో ఈ కథ అంతా మీకు తెలుసు. మోషే గొప్ప ఐశ్వర్యంలో పెరిగాడు. రాజభవనంలో అన్నీ కలిగి జీవించాడు, ధనము, బంగారము ఏది కావాలంటె అది ఆయనకు అందుబాటులో ఉండేవి. అధికారము, రాజరికము వస్తాయి. అయితే వారి స్వంత ప్రజలు ఐగుప్తీయుల బానిసత్వములో ఉన్నారు.

దేవుడు మోషేను మేల్కొలిపిన సమయంలో, మోషే తన సహోదరులవైపు చూచాడు. నీ సహోదరుల స్థితిని నీవు చూశావు అంటే దానికి కారణం దేవుడే. "దేవా, నీ అధికమైన శక్తి మాకు అవసరమై ఉంది, నీ అత్యధికమైన అభిషేకము మాకు అవసరమై ఉంది అని అనేకమార్లు దేవుని దగ్గర ఏడ్వడానికి దేవుడే కారణం. దేవా, నీ ప్రజల పరిస్థితి మేము చూస్తున్నాము. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని నీ స్వంత ప్రజలు బానిసత్వములో ఉన్నారు'' అమెరికా దేశానికి తన స్వంత విధ్వంసకారులు ఉన్నారు. ప్రస్తుతం చాలా మంది దేవుని ప్రజలు లోకములోఉండి, దానినుండి బయటకు రాలేకపోతున్నారు. చాలా మంది దేవుని ప్రజల జీవితాలలో ఇతర విషయాలు ఏలుబడి చేస్తున్నాయి. మతము లేదా నమ్మకాలు అనే బానిసత్వములో

చాలా మంది ఉన్నారు. ప్రపంచము అంతా ఈ విధముగానే ఉంది.

మోషే కాలములో దేవుడు తన ప్రజలను చూశాడు. వారు 400 సంవత్సరాలు బానిసత్వములో ఉండుట ఆయన చూశాడు. దేవుడు ఈ ప్రపంచంలో ఉన్న మానవజాతిని ఎంతో కాలంగా చూస్తూ ఉన్నాడు. ఈ మానవజాతి అంతటి కోసం యేసుక్రీస్తు సిలువకు కూడా వెళ్లడం జరిగింది. దేవుడు ఒక మనుష్యని ఎన్నుకున్నాడు, ఆ మనుష్యుడే మోషే. ఎందుకనగా తన ప్రజల పరిస్థితిని చూచి తన స్వంత బలముతో వారికి సహాయం చేయడానికి ప్రయత్నించాడు. ఒక ఐగుప్తీయుని చంపి ఇబ్బందులలో ఇరుక్కున్నాడు. తను జీవించాలంటే ఆక్కడినుండి పారిపోవాలని అతనికి తెలుసు. కాని ఇదంతా దేవుని ప్రణాళిక. ఎందుకు? ఎందుకు అంటే మోషే మొదట ఐగుప్తునుండి బయటకు రావలసి ఉంది. ఈ లోకములో ఉన్న ప్రజలను దానిలో నుండి బయటకు విడిపించాలని నీవు అనుకున్నట్లయితే ( దేవుని కుమారులలో ఒకరిగా) నీవు మొదటిగా లోకములో నుండి తప్పకుండ బయటకు రావలసి ఉంది. ఆయన కుమారులు మానవ సిద్ధాంతాలు, నమ్మకాలు, మతపరమైన ఆచారాలనుండి బయటకు రావాలి. దేవుడు మన యెడల ఓర్పును కలిగియున్నాడు. యేసును చూడండి. 30 సంవత్సరాలకు ముందే ఆయన పరిపక్వతలోనికి వచ్చాడు. మోషే 40 సంవత్సరాలు ఎడారిలో ఉండవలసి వచ్చింది. మోషే ఈ లోకము యొక్క సుఖానుభవము కంటె క్రీస్తు నందు శ్రమపడుట యోగ్యమైనవిగా ఎంచుకున్నాడు. ఈ లోకము కంటె గొప్పదైన వేరొక రాజ్యాన్ని చూడటం మొదలు పెట్టాడు. ఈ లోకము కాని , ఈ లోకములోని మనుష్యడు కాని ఇవ్వలేనటువంటి గొప్ప ప్రణాళికను మోషే చూశాడు. ఒక ఉద్దేశ్యం కొరకు దేవుడు అతనిని ఎన్ను కున్నాడని మోషే గ్రహించగలిగాడు. మొదట దేవుని ప్రణాళికను అతడు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాడు.

నీవు దేవునిలో నడవడం మొదలు పెట్టినప్పుడు, ఆయన నిన్ను ఎందుకు ఎన్నుకున్నాడో నీకు పూర్తిగా అర్థం కాదు. నీవు ఆయనను ఎన్నుకోలేదు, ఆయనే నిన్ను ఎన్నుకున్నాడు. మొండివారైన అనేకమందిని ఆయన ఎన్నుకున్నాడు. ప్రభువు నెమ్మది నెమ్మదిగా లాగుతూ, విరగ్గొడుతూ ఉన్నాడు. క్రీస్తును పోలి లేని విషయాలను ఆయన ఎందుకు బయటకు లాగు తున్నాడు? ఎందుకు ఆయన ఆ విధంగా చేస్తున్నాడు అనగా క్రీస్తును పోలి లేని విషయాలను దహించివేసి నిన్ను మెరుగు పెట్టాలని లేదా నిన్ను శుద్ధి చేయాలని ఆయన ఆశిస్తున్నాడు.

మోషే తన సహోదరులతో పోల్చుకున్నాడు. నీవు కూడా నీ సహోదరులతో పోల్చుకున్నావు ఎందుకనగా నీవు కూడా ఆ విధమైన పరిస్థితులు అనుభవించావు కాబట్టి. మీ శరీరంలో ఆయా పరిస్థితులను మీరు అనుభవించారు. ఈ లోకము అనుభవిస్తున్న బాధలు అన్నీ అనుభవించారు. కాబట్టి వారితో పోల్చుకుని వారికి సహాయం చెయ్యగలరు. ఈ పరిస్థితు లన్నిటి ద్వారా దేవుడు మిమ్మల్ని నడిపించడానికి కారణం మీరు ఇతరులకు సహాయం చేయ డానికే.

నేను ఇరాక్ గురించి మాట్లాడాలి అనుకుంటున్నాను. దేవడు నాకు బయలు పరచిన దానిని బట్టి నేను ప్రేరేపించబడ్డాను. నిర్గమ కాండము 2 వ అధ్యాయము 23 వ వచనము చూడండి, **"( ఆలాగున అనేక దినములు జరిగిన మీదట ఐగుప్తు రాజు చనిపోయెను. ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టి పనులను బట్టి నిట్టూర్పులు విడుచుచూ మొర పెట్టుచుండగా, తమ వెట్టి పనులను బట్టి వారు పెట్టిన మొర దేవుని యొద్దకు చేరెను.)"** దేవుడు తన హస్తమును మరియు బాహువును తన ప్రజలకు బయలుపరచడానికి ఆయన ఏర్పాటు చేసిన సమయం ఉంది. మోషే ఆ హస్తము మరియు ఆయన బాహువు

అయి ఉన్నాడు. ఆ హస్తము మరియు ఆయన బాహువు తీర్పును దిద్దుబాటును మాత్రమే గాక విడుదలను కూడా తీసుకు రావడానికి సిద్ధంగా ఉంది. ఇదంతా ఐగుప్తీయులు చూడ వలసి ఉంది.

ఇరాక్‌లో ఏమి జరుగుతుంది? నెలలు తరబడి ఇరాక్ గురించి వస్తున్న వార్తలు చూస్తున్నాము, వింటున్నాము. 1990 లేదా 1992 లో ఇరాక్‌ను గురించిన వార్తలు మొదలైయ్యాయి. ఇరాక్‌ను గరించిన ప్రాముఖ్యత యేమిటి? నేను ప్రభువుతో చెప్పాను, " ఇతర దేశాలు కూడా ఆయుధాలు కలిగి ఉన్నాయి, ఎందుకు ఈ చిన్న దేశం మీద దృష్టి పెడుతున్నాము " ఎందుకు ఈ చిన్న దేశం మీద దృష్టి నిలుప వలసి వచ్చిందో దానిని గురించి నాకు మరి ఎక్కువ అవగాహన కలుగునట్లుగా ప్రభువు నాకు సహాయం చేశాడు. యేమి జరుగుతుందో చూపించడానికి గుర్తుగా దేవుడు ఈ ప్రపంచంలోని విషయాలను ఉపయోగించుకుంటాడు. ప్రపంచం మొత్తం చూచునట్లుగా ఇది జరుగుతుంది. ప్రపంచం మొత్తం ఇరాక్ మీద దృష్టి నిలపడానికి కారణం బాబిలోను ఉన్న ప్రదేశం కావడం. ఏదేను మరియు నాలుగు నదులు ఇక్కడ ఉన్నాయి. మానవజాతికి ఊయల వంటిది. ప్రతి ఒక్కరూ ఈ దేశము మీద దృష్టి నిలుపునట్లుగా దేవుడు చేయాడానికి కారణం, ఆయన ఒక ప్రకటన చేస్తున్నాడు. సద్దామ్ అనే వ్యక్తి క్రీస్తు స్వభావములోనికి మార్చబడకుండా దుష్టత్వముతో నింపబడిన వ్యక్తిగా ఉన్నాడు. అతను మరొక ఫరో వలె ప్రజలు పూర్తిగా అతని స్వాధీనములో ఉంచబడి ఉన్నారు. సద్దామ్ హృదయ కాఠిన్యత కలిగి, దేవుని మాటను తిరస్కరించే వ్యక్తులకు సాదృశ్యముగా ఉన్నాడని దేవుడు నాకు చూపించాడు. అలాంటి వారు గర్వము అహంకారముతో పూర్తిగా నింపబడినవారు. చాలా మంది ప్రజలు కొంతమంది దేవుని బిడ్డలుతో సహా ఈ మార్గములోనే ఉన్నారు. ఇది చిన్న దేశమే, అయితే దేవుడు అంటున్నాడు, "ఔను, నేను వారిని బానిసత్వములో చూశాను, అయితే నా ప్రజలు చాలామంది, ఈ సృష్టి చాలామట్టుకు బానిసత్వములో ఉంది.'' ఈ సృష్టి మొత్తము ఇశ్రాయేలీయుల వలె మూలుగుచూ ఉంది. భౌష్యత్తును గురించిన నిశ్చయత లేని కారణంగా సృష్టి యావత్తు మూలుగుతూ ఉంది. చాలా మంది దేవుని ప్రజలు, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని ప్రజలతో పాటు వారి భారములతో కృంగిపోతున్నారు. వారు జీవించడానికి పని చేస్తున్నారు. కొంతమందికి వారు బ్రతకడానికి రెండు లేదా మూడు ఉద్యోగాలు అవసరమౌ తున్నాయి. వారు దేవుని స్వంత ప్రజలు. చాలామంది క్రైస్తవులను నేను కలిసినప్పుడు వారిలో నెమ్మది లేకపోవడం, అలసట వంటివి నేను చూశాను. ఈ మధ్య "బాబిలోను పడద్రోయ బడుతుంది'' అనే మాటలను మేము విన్నాము. ఇరాక్ ప్రపంచ పద్ధతులకు సాదృశ్యముగా ఉంది. ఈ పద్ధతులు పడద్రోయ బడుతున్నాయి. వారు ఓడిపోవుచున్నారు. వారు పనిచేయడం లేదు. దేవుని రాజ్యము మాత్రమే పనిచేస్తుంది. మానవ పద్ధతులు కొంతవరకు మాత్రమే పనిచేస్తాయి. గొప్ప ప్రణాళిక కలిగిన దేవుని రాజ్యము మాత్రమే ఖచ్చితమైనది. దీనిలో ఎటువంటి పొరపాట్లు లేవు. లోక సంబంధమైన మనసు ఇందులో ఉండదు. దీనిలో లోక సంబంధులు పరిపాలన చెయ్యరు. క్రీస్తు మనసు మాత్రమే ఆయన ప్రజలమీద పరిపాలన చేస్తుంది. దేవుడు ఆయన కుమారులను విశ్రాంతిలోనికి తీసుకువస్తాడు.

మోషే తన స్వంత బలముతో విడుదల కలుగజేయాలని ప్రయత్నించాడు. మోషే విరగగొట్టబడాలంటే అరణ్యపు అవతల భాగమునకు వెళ్లవలసి ఉంది. దేవుడు మాత్రమే తన ప్రజలను విడిపించగలడు అనే అవగాహన పొందడానికి అనువైన స్థలము అది. మోషే తన నిస్సహాయ స్థితిని చూశాడు. మోషే చెప్తున్నాడు, " దేవా నేను నాలుక మాంద్యము

కలిగినవాడను, నా కొరకు మాట్లాడుటకు నీవు ఎవరినైనా పంపుము. నేను యేమియు మాట్లాడలేను, నాకు సహాయము చేయుటకు యెవరినైన పంపించుము ప్రభువా'' అంటున్నాడు.

ప్రభువు నిలువబడి జనముల వైపు ఆయన చేతులు చాచి "ప్రయాస పడి భారము మోయుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతినిస్తాను ''అని చెప్పడం మనము చూశాము. అదే ఇశ్రాయేలీయులకు ఆయన చేయుచున్నాడు. నిజమైన సజీవుడైన దేవుని సేవించవలసిన స్థలమునకు వారిని తీసుకు వస్తున్నాడు. వారి భయములు, బాధలు, భారములు, కష్టములు అన్నీ వదలి క్రీస్తు విశ్రాంతిలోనికి వస్తున్నారు.

నిర్గమకాండము 3:7-8 వచనాలు ఈ విధంగా చెప్తున్నాయి, **"మరియు యెహోవ ఇట్లనెను- నేను ఐగుప్తులో ఉన్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని, వనులలో తమ్మను కష్టపెట్టు వారినిబట్టి వారు పెట్టిన మొరను వింటిని, వారి దుఃఖములు నాకు తెలిసే యున్నవి''. 8 " కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకును, ఆ దేశములో నుండి విశాలవైన మంచి దేశమునకు, అనగా కనానీయులకు హిత్తీయులకు అమోరీయులకు పెరిజ్జీయులకు హివ్వీయులకు యెబూసీయులకు నివానస్థానమై, పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించుటకును దిగివచ్చియున్నాను''.** ఐగుప్తులో ఉన్న తన ప్రజలను గురించి దేవుడు మాట్లాడుతున్నప్పుడు, లోకములో ఉన్న తన స్వంత ప్రజలను గురించి ఆయన మాట్లాడుతూ ఉన్నాడు.

నిర్గమకాండము 3:9 ఈ విధంగా చెప్తుంది,**"ఇశ్రాయేలీయుల మొర నిజముగా నా యొద్దకు చేరినది, ఐగుప్తీయులు వారిని పెట్టుచున్న హింస చూచితిని''**. చాచబడిన బాహువు యేమి చేస్తుందో, దేనిని కొనసాగిస్తుందో నేను మీకు చూపిస్తాను. మనము నిర్గమ కాండము 6:6-7 వచనాలు చూచినట్లయితే "(కాబట్టి నీవు ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పుము -నేనే యెహోవాను; నేను ఐగుప్తీయులు మోయించు బరువుల క్రిందనుండి మిమ్మును వెలుపలికి రప్పించి, వారి దాసత్వములో నుండి మిమ్మును విడిపించి, నా బాహువు చాపి గొప్ప తీర్పులు తీర్చి మిమ్మును విడిపించి,)'' 7 "(మిమ్మును నాకు ప్రజలగా చేర్చుకొని మీకు దేవుడనై యుందును. అప్పుడు ఐగుప్తీయుల బరువు క్రిందను ండి మమ్మును వెలుపలికి రప్పించిన మీ దేవుడనైన యెహోవాను నేనే అని మీరు తెలుసుకొందురు.)'' అందు చేతనే దేవుడు ఆయన కుమారులకు పూర్తి విడుదలను ఇచ్చి, వారిని అభివృద్ధి చెందమని చెప్తున్నాడు. "సరదాగా గడిపే దినాలు గడచిపోయాయి'' అని దేవుడు అంటున్నాడు. మీరే ఆయన బాహువు. మరుగు చేయబడిన ఆయన బాహువు బయలుపరచబడ వలసి ఉంది. మీరు మరుగు చేయబడి ఉన్నారు, ఆయన సమయంలో మీరు బయలుపరచబడతారు. మోషే, యేసుక్రీస్తు బయలుపరచ బడినట్లుగా. జనములు దేవుని మహిమను చూస్తారు, గొప్ప విడుదలను వారు చూస్తారు. దేవుడు సిద్ధంగా ఉన్నాడు. సద్దామ్‌కు చేసినట్లుగా. కీర్తనలు 37:1 **"చెడ్డవారిని చూచి నీవు వ్యసన పడకుము దుష్కార్యములు చేయువారిని చూచి మత్సర పడకుము. 37:2 వారు గడ్డివలెనే త్వరగా ఎండిపోవుదురు. పచ్చని కూరవలెనే వాడిపోవుదురు. 37:9 కీడు చేయువారు నిర్మూలమ గుదురు. యెహోవా కొరకు కనిపెట్టుకొనువారు దేశమును స్వతంత్రించు కొందురు.''** గడ్డిని తొలగించు నట్లుగా దేవుడు దుష్టులను తొలగించ బోతున్నాడు. ఆయన ప్రజలను ఆయన విడిపిస్తాడు. మానవ జాతి యావత్తు ప్రభువు రక్షణను చూస్తుంది. మోషే మరియు యేసుప్రభువు దినాలలో వారు

చూశారు. ఈ దినాలలో ఇంతకముందుకంటె అధికముగా కొంతమంది ప్రజల సమూహము దేవుని స్వభావములోనికి మార్చబడుతూ ఉన్నారు. ఇది ఆలోచించవలసిన విషయం కాదా?

ప్రజలకు పరిచర్య చేసినప్పుడు ప్రభువు యేమి చేశాడు? యేసు మంచి కాపరి. ఆయన నీలో ఉన్నాడు. కాబట్టి నీ బాహువులు చాపి, క్రీస్తు ఓర్పును నీవు కలిగి పాపపు బానిసత్వములో ఉన్న ప్రజలను విడిపించడానికి నీవు క్రీస్తుకు అనుమతినివ్వాలి. ఇశ్రాయేలీయులను బయటకు తీసుకురావడానికి దేవుడు యేమి చేయవలసి వచ్చింది? దానిని గురించి దేవుడు రెండు విషయాలు నాకు చూపించాడు. మొదటిది, వారు వేటిని ప్రేమించి, వేటిని ఆరాధిస్తున్నారో వాటిమీద ఆయన తీర్పు తీర్చవలసి వచ్చింది. అదే ఆయన ఇచ్చే తీర్పు. నీకు నాకు కూడా ఆయన అదే తీర్పునిస్తున్నాడు. ఆయన మనమీదికి తీర్పును పంపిస్తున్నాడు అంటే, ఆయన దయచేత మనలను సరిచేస్తున్నాడు. నీవు బానిసత్వములో ఉండడానికి కారణమైన, నీలో దాగి ఉన్న విషయాలనుండి ఆయన నిన్ను విడిపిస్తాడు. దేవుని ఆత్మలో నడవడానికి, ఆత్మలో నిలిచి యుండడానికి ఆయన నీకు స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ఇస్తున్నాడు. ఎర్ర సముద్రాన్ని దాటుకుని నీ ప్రభువు అయినటువంటి క్రీస్తు మనసులోనికి నీవు వెళ్లాలంటె ఆయన నీలోనికి రావలసి ఉంది. ఆయనను ఆత్మతోను, సత్యముతోను ఆరాధించాలంటే నీ జీవితము ఆయన అధికారములో ఉండాలి. దేవుడు చెప్పియున్నాడు, "నా మందిరము ప్రార్థనా మందిరము అనబడును". మనమే ఆయన ప్రార్థనా మందిరమై ఉన్నాము.

చాలా సార్లు మన సహోదరుల కొరకు విజ్ఞాపన చేయడానికి క్రీస్తుకు అనుమతినిస్తాము. దేవుడు ఆయన ప్రజల కొరకు దయ కలిగి యున్నాడు. దేవుడు ఆయన ప్రజలను విడిపించాలని కోరుచున్నాడు. నీ జీవితంలోని ప్రతి పాపమునుండి విడిపించ బడాలని ఆయన కోరుచున్నాడు. అదే దేవుని హృదయము. ఇతరులు ఏ విషయములో దేవుని చేత దర్శించబడాలని నీవు కోరుకుంటావో అదే విషయ ములో మొదట దేవుడు నిన్ను దర్శించు నట్లుగా నీవు దేవునికి అవకాశము ఇవ్వాలి.

ఈ దినాలలో ఈ ప్రపంచంలోని మనుష్యులను గురించి దేవుడిచ్చే వివరణకు సాదృశ్యంగా ఉంది ఈ ఇరాక్ దేశం. దేవుడు మరొక సారి ఈ ప్రపంచానికి తన మహిమను, విడుదలను , చూపించ బోతున్నాడు. మనిషి క్రీస్తుకు విరోధముగా దేనినినైతే ప్రేమించి, ఆరాదించి, పూజి స్తాడో దానిమీద మొదట తీర్పు తీర్చబోతున్నాడు. అందుచేతనే అమెరికా సంయుక్త రాష్ట్రాల మీదకు ఆయన తీర్పు పంపిస్తూ, వారు ఆయనే దేవుడు అనే అవగాహనలోనికి వచ్చేంత వరకు ఆ తీర్పును కొనసాగిస్తాడు.

సృష్టి పెడుతున్న రోధనను దేవుడు విన్నాడు. నీవు కూడా విన్నావు. కాబట్టి ఈ దినాలలో ఆయన శక్తిని ప్రదర్శిస్తున్నాడు. దీనికంటె గొప్పది ఉంది అని మనకు తెలుసు. మోషే కాలములో జరిగిన విధంగానే గొప్ప విషయం జరుగబోతుంది. అది బహిరంగంగా ప్రదర్శించబడ బోతుంది. దానికొరకు నీవు సిద్ధపడవలసి ఉంది. దేవుని కొరకు వాడబడాలంటె క్రీస్తులో నీ స్థానాన్ని తీసుకో. ఎందుకంటె ఆయన బాహువు దేవుని కొరకు పరిపాలన చేయుచున్నది. దేవుని కొరకు మనసు కలిగి ఆయన చేత వాడబడాలని నీవు అనుకున్నప్పుడు ఆయన పిలుపును నీవు అర్థం చేసుకోగలవు. ఎందుకు దేవుడు నిన్ను ఎన్నుకుని లోకమునుండి బయటకు తీసుకువచ్చి యున్నాడో నీవు అర్థం చేసుకోగలవు. నీవు అనుభవించిన విషయాలను బట్టి నీ యెడల ఒక గొప్ప ఉద్దేశ్యము ఉన్నదని నీవు తెలుసుకొనగలవు. ఈ ప్రపంచం లోని ప్రజల అవసరతలు,

మూలుగలను నీవు చూచినప్పుడు వారికి సహాయం చేయడానికి ఇష్టపడతావు. క్రీస్తులో నీవు కలిగియున్న సత్యమును, జ్ఞానమును వారు కూడా కలిగియుండాలని ఆశ కలిగియుంటావు. నీవు ఆ విధమైన ఆశ కలిగియున్నప్పుడు, నీ జీవితములో నీవు జయించలేని ఏ విషయము ఉన్నప్పటికి పరవాలేదు నీవు నమ్మకత్వము కలిగి విధేయుడవుగా ఉన్నట్లయితే, నీలో ఆయనకు వ్యతిరేకముగా ఉన్న విషయాలను దహించి నిన్ను ఆయన కొరకు వాడుకుంటాడు. నీవు ఆయనకు మరల మరల మొరపెడుతూ మరల దేవునితో ఈ విధంగా చెప్తావు, " దేవా నాలో ఉన్న ఈ పరిస్థితులను అధిగమించ డానికి నీవు నాకు నీ అధికారమును, నీ మాటను ఇచ్చావు" అని చెప్పగలుగుతావు. ప్రభువు బాహువు బయలుపరచబడవలసిన సమయము వచ్చినప్పుడు నీవు జయించవలసిన విషయాలను గురించి నీవు ఆలోచించక్కర లేకుండానే పూర్తిగా క్రీస్తులో తొలగించ బడతాయి. నీవు పూర్తిగా దేవునిలోనికి మార్చబడతావు. అలా మార్చబడినప్పుడు ఈ ప్రపంచము మనలో ఉన్న క్రీస్తును మాత్రమే చూడగలుగు తుంది. ప్రకటన 21:22 "దానిలో యే దేవాలయము నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు."

వారు దేవుని చూడబోతున్నారు. ఈయన దేవుడు అని వారు తెలుసుకొనబోతున్నారు. ఈ లోక అధికారులు భయముతో వణుకుతో నిలబడతారు. వారు యేమియు చేయలేరు, యేమి చేయడానికి వారికి అధికారము ఉండదు. అయితే దేవుడు చేయబోయే కార్యాన్ని వారు చూడబో తున్నారు. అందుకే దేవుడు అంటున్నాడు, **"మేలు చేయుట యందు విసుకవద్దు"** అందుకే దేవుడు అంటున్నాడు, **"కష్ట పడండి"** అందుకే దేవుడు అంటున్నాడు, **"సహించండి"** దేవునితో నీవు నడవడానికి తాళపు చెవి యేమిటి అనగా దేవుడు చేసిన ప్రతి వాగ్ధానము నీ జీవితంలో నెరవేర్చబడుతుందని నీవు తెలుసుకొని ఓర్పును సహనాన్ని కలిగియుం డుటయే. నిర్గమకాండము 6:6-7 లో వాక్యము ఈ విధంగా చెప్తుంది, **"(కాబట్టి నీవు ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పుము- నేనేయహోవాను; నేను ఐగుప్తీయులు మోయించు బరువుల క్రిందనుండి మిమ్మును వెలుపలికి రప్పించి, వారి దాసత్వములో నుండి మిమ్మును విడిపించి, నా బాహువు చాపి గొప్ప తీర్పులు తీర్చి మిమ్మును విడిపించి)",** ప్రభువు బాహువు ఆయన ప్రజలను విమోచించుటకు సిద్ధంగా ఉంది, అయితే ఆ బాహువు క్రీస్తు అయివుండి, ఆయన మహిమ కొరకు వాడబడుతున్న వారందరితో కూడా ఉంది. **7 "(మిమ్మును నాకు ప్రజలుగా చేర్చుకుని మీకు దేవుడనై యుందును. అప్పుడు ఐగుప్తీయుల బరువు క్రిందనుండి మిమ్మును వెలుపలికి రప్పించిన మీ దేవుడనైన యెహోవాను నేనే అని మీరు తెలిసికొందు రు)".** రక్షణ సువార్త జనములకు ప్రకటించబడుతుంది. రక్షణ సువార్త జనములకు ప్రకటించబడును. క్రీస్తు సిలువ మీద చేసిన బలియాగము ప్రతి ఒక్కరికి తెలియచేయబడి, గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టి ప్రతి ఒక్కరు ఈ లోకమునుండి బయటకు వస్తారు.

ఈ విధంగా ప్రజలు క్రీస్తు విశ్రాంతిలో ప్రవేశిస్తారు. నిర్గమకాండము 15: 16-18 వరకు చదువుదాము, "**(యెహోవా నీ ప్రజలు అద్దరికి చేరువరకు నీవు సంపాదించిన ఈ ప్రజలు అద్దరికి చేరువరకు నీ బాహుబలము చేత పగవారు రాతివలె కదలకుందురు)".** వీరందరు మోషే కాలములో బలవంతులు. క్రీస్తు క్రమములో వ్యతిరేకముగా నిలువబడే ఈ లోకసంబంధులు అక్కడ లేరు. ఎవ్వరూ ఆయన కార్యాన్ని ఆపలేరు. 17వ వచనము "**(నీవు నీ ప్రజలను తోడుకొని వచ్చెదవు యెహోవా నీ**

**స్వాస్థ్యమైన కొండమీద నా ప్రభువా, నీవు నివసించుటకు నిర్మించుకొనిన చోటను నీ చేతులు స్థాపించిన నీ పరిశుద్ధాలయ ముందు వారిని నిలువబెట్టెదవు )''** ప్రభువు పర్వతము మీదికి మమ్మల్ని వెళ్లనివ్వండి అని ప్రజలు చెప్పే సమయం వస్తుంది. దేవా, ఎందుకు నామాట ఎవ్వరూ వినడం లేదు, ఎందుకు సత్యాన్ని వారు తెలుసుకోవడం లేదు అని మీరు ఇక అడగరు. ఇది ప్రభువు దినము. 18 **''(నీ చేతులు స్థాపించిన పరిశుద్ధాలయము నుందు వారిని నిలువబెట్టెదవు. యెహోవా నిరంతరమును ఏలువాడు'').**

యెషయా 40:10 ఈ విధంగా చెప్తుంది. **''(ఇదిగో తన బాహువే తన వక్షమున ఏలుచుండగా ప్రభువగు యెహోవా తానే శక్తిసంపన్నుడై వచ్చును. ఆయన ఇచ్చు బహుమానము ఆయన యొద్ద నున్నది. ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడచుచున్నది'').** నీవే ఆ సందేశమై ఉండాలి. జ్ఞానమును ప్రత్యక్షతను నీ అంతట నీవు పొందు కోలేవు. అది దేవుని సందేశమునుండి మాత్రమే పొందుకోగలవు. ఆయన పనిని నీలో జరుగనివ్వాలి. 11 **''(గొఱ్ఱెలకాపరి వలె ఆయన తన మందను మేపును తన బాహువుతో గొఱ్ఱెపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును)''** అందుచేతనే ఈ సత్యములన్నిటిని నీ నడికట్టుగా ధరించుకోవాలి. దేవుని రాక కొరకు నీవు సిద్ధపడాలి, ఇతరులకు ఈ సత్యములను నీవు తెలియచేయాలి. వారికి ఆదరణ,ప్రేమ అవసరమై ఉంది, వారికి ఆయన బాహువు అవసరమై ఉంది. ఆయన బాహువు యేమి చేస్తుందో నీకు తెలుసా? అది వ్యక్తులను ప్రేమతో కౌగలించుకుని ఓదార్పునిస్తుంది. కొంతమంది దేవుని నమ్మవలసిన విధంగా నమ్మలేక పోతున్నారు.

రెండు లేదా మూడు సంవత్సరాలనుండి నాకు ఒక వార్తాప్రతినిధి తెలుసు. కొన్ని క్రైస్తవ సభలకు హాజరైనవారు ఆత్మలో నింపబడి స్వస్థత పొందుకోవడం గురించి అతను మాట్లాడుతున్నాడు. రెండు రోజుల తరువాత వారిని చూచినప్పుడు వారికి ఏ స్వస్థత ఉండేది కాదు అన్నాడు. నేను ఈ విధంగా చెప్పాను, సహోదరుడా, యేసు వచ్చినప్పుడు పండ్లు కొరుకుతూ మహా రోధన కలుగబోతుంది నీకు తెలుసా? దాని అర్థం యేమిటి అని అతను అడిగాడు. ఈలోకంలోని మత సంబంధ మైన కీర్తి, మంచితనము అన్నీ కొట్టివేయబడతాయి. ఇది భయంకరము. ప్రభువు , ప్రభువు ను నమ్మిన వారు మాత్రమే నిలుస్తారు.

ఈ సత్యమును నీవు తెలుసుకొని ఉండాలి. ఈ సత్యములోనికి నీవు వచ్చినప్పుడు దానినుండి నిన్ను ఎవ్వరూ వేరుచేయలేదు. ఈ విషయాన్ని నీవు ఇతరులకు చెప్పినప్పుడు వారు నీకు వ్యతిరేకముగా తిరిగినప్పటికి నీవు బాధపడవలసిన అవసరం లేదు ఎందుకనగా ఇది సత్యము అని నీకు తెలుసు. నీవు విత్తనము విత్తావు అని నీకు తెలుసా? యేసు ప్రభువు వారు బాధింపబడే వారి యెడల శ్రద్ధ చూపించే దేవుడని నీకు తెలుసా? నేను చాలా బాధింపబడ్డాను. "జాయిసీ, ఈ రోజు నిన్ను ఎవరు బాధించారు?'' నీవు దేవుని ఆత్మ చేత నడిపించ బడాలి. అయితే దేవుడు నీ నోరు తెరువు అని చెప్పినప్పుడు నీవు నోరు తెరచి ఆయన మాట్లాడుటకు నీవు అవకాశమును ఇవ్వవలసిన అవసరత ఉంది. విత్తనము విత్తబడింది అది మొలకెత్తుతుంది.

ఆయన బాహువు దగ్గరకు తిరిగి వెళదాము. యెషయా 40:11 కొనసాగించినట్లయితే **''(గొఱ్ఱెల కాపరి వలె ఆయన తన మందను మేపును తన బాహువు తో గొఱ్ఱెపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును)''** ఆయన పిల్లలను ఆయన రొమ్మున ఆనించుకొని మోయబోతున్నాడు. దేవుని రొమ్ము అనగా యేమిటి? అది

విశ్వాసము, ప్రేమ, నిరీక్షణ. వారు యెదిగి పరిపక్వతలోనికి వచ్చేంత వరకు ఆయన వారిని మోయబోతున్నాడు.

యెషయా 51:3 చూడండి. ఇది చాలా ప్రాముఖ్యమైనది ఇక్కడ సీయోను గురించి చెప్పబడింది. మనమే సీయోను అని మనకు తెలుసు.**"(యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు దాని పాడైన స్థలములన్నిటిని ఆదరించి దాని అరణ్యస్థలములను ఏదెనువలె చేయుచున్నాడు దాని యెడారి భూములు యెహోవా తోటవలెన గునట్లు చేయుచున్నాడు ఆనంద సంతోషములును కృతజ్ఞతా స్తుతియు సంగీతగానమును దానిలో వినబడును)''** ఆ విధంగా ఆయన చేస్తాడు. మొదట ఆయన మనలను ఆదరిస్తాడు. ఎలాంటి ఫలాలు కూడా కనిపించని అరణ్యములాంటి మన జీవితాలను, మనసులను ఏదెను వనములాగా ఆయన మారుస్తాడు. ఏదెను వనము అనగా అది దేవుని రాజ్యము. ఆనందము, సంతోషము, పరమానందము, మధుర స్వరము ఈ సీయోనులో మనము పొందగలము. యెషయా 51:5 కొనసాగించినట్లయితే ''(నేను ఏర్పరచు నా నీతి సమీపముగా ఉన్నది నేను కలుగజేయు రక్షణ బయలుదేరుచున్నది నా బాహువులు జనములకు తీర్పు తీర్చును ద్వీపవాసులు నా తట్టు చూచి నిరీక్షణ గలవారగుదు రు వారు నా బాహువును ఆశ్రయింతురు)''ఎందుకు? ఎందుకు అనగా దేవుని గుణలక్షణము ఆయన బాహువులో కనబడుతుంది. చాలామంది దేవుని పిల్లలు బాధించబడుతున్నారు, దూషించ బడుతున్నారు, సింహాలు వంటి కాపరులు మరియు ధర్మశాస్త్ర సంబం ధమైన బోధలచేత ముక్కలు ముక్కలు చేయ బడుతు న్నారు. యెషయా 51:9 "( యెహోవా బాహువా, లెమ్ము లెమ్ము బలము తొడుగుకొమ్ము పూర్వపు కాలములలోను పురాతన తరము లలోను లేచినట్లు లెమ్ము రాహాబు ను తుత్తునియలుగా నరికివేసిన వాడవు నీవే గదా? మకరమును పొడిచినవాడవు నీవే గదా?) '' మనము పూర్తిగా మేల్కొలప బడాలని దేవుడు చెప్తున్నాడు. ఈ మేల్కొలుపు లోనుండే మనకు బలము వస్తుంది. క్రీస్తుతో నీవు కలిగియున్న ఐక్యత,సహవాసము ద్వారా నీవు శక్తిని పొందుకు ంటావు. యెహోవాయందు ఆనందించుట వలన మీరు బలమొం దుదురు ఇది నెహెమ్యా 8 వ అధ్యాయము 10వ వచనము. "పూర్వీకుల కాలము లో'' అనగా మోషే కాలములో దేవుడు ఆయన బాహువును చాపి ఆయన ప్రజలను బానిసత్వము నుండి విడిపించి ఆయన విశ్రాంతి లోనికి తీసుకురావడం జరిగింది. క్రీస్తు సిలువ మీద మకరమును నలుగగొట్టాడు. శరీరులకు తీర్పు తీర్చడానికి ప్రభువు బాహువును ఉపయోగించినప్పుడెల్ల ఏశావుకు తీర్పు తీర్చడానికి రక్షకులు సీయోను కొండమీదకు వస్తారు. ఓబద్యా 1:21 **''(మరియు ఏశావు యొక్క కొండకు తీర్పుతీర్చు టకై సీయోను కొండమీద రక్షకులు పుట్టుదురు; అప్పుడు రాజ్యము యెహోవాది యగును)''**

రాహాబు అనగా శరీర సంబంధియగు ఏశావు. రాహాబుకు అర్థం ''గర్వము, అహంకారము''. మకరము అనగా శరీర సంబంధియగు మానవుడు. యెషయా 51:10-11 **"(అగాధ జలములుగల సముద్రమును ఇంకిపోజేసిన వాడవు నీవే గదా? విమోచింపబడిన వారు దాటి పోవునట్లు సముద్రా గాధ స్థలములను త్రోవగా చేసినవాడవు నీవే గదా? యెహోవా విమోచించినవారు సంగీత నాదముతో సీయోనుకు తిరిగి వచ్చెదరు నిత్యసంతోషము వారి తలలమీద ఉండును వారు సంతోషా నందము గలవారగు దురు దుఃఖమును నిట్టూర్పును తొలగి పోవును)''**

దేవుడు జనములకు దిద్దుబాటును తీసుకుని వచ్చి ఆయన ప్రేమ, దయ, కనికరమును చూపించి ఆయన స్వరూపములోనికి మార్చబడునట్లు జనములను

మేల్కొలుపుతాడు. మనము ఎక్కడ ఉన్నప్పటికి ఆయన మనసులోనికి మార్చబడాలని ఆయన ఆశిస్తున్నాడు అని నేను నమ్ముతున్నాను. ఐగుప్తునుండి బయటకు వచ్చిన తరువాత వారు నాట్యము చేస్తున్నారు. నిర్గమకాండము 15:11 **యుహోవా, వేల్పులలో నీవం టివాడెవడు?** ఎర్ర సముద్రాన్ని దాటిన తరువాత వారు నాట్యము చేస్తున్నారు. వారు విమోచిం పబడ్డారు. క్రీస్తు నీ జీవితంలోనికి వచ్చినప్పుడు నీవు నాట్యము చేయలేదా? నీ మనసులో మహా ఆనందాన్ని సమాధానాన్ని నీవు అనుభవించ లేదా? క్రీస్తు విమోచనలో సంవత్సరాల తరబడి బానిసత్వ ములో ఉన్న ప్రజలకు స్వేచ్చను కలిగించింది. దేవుడు అడుగుతు న్నాడు మీరు సిద్ధంగా ఉన్నారా? మీరు నాకు విధేయత చూపాలని నేను ఎదురు చూస్తున్నాను. నీ జీవితంలో ఉన్నతమైన వ్యకిగా, నీకు ప్రభువుగా ఉండటానికి ఎదురు చూస్తున్నాను. నిన్ను నీవు స్వాధీనం చేసుకోలేక అలసిపో తున్నావా? ఈ ఇంటిని, దేవాలయ మును పాలించేవిషయ ంలో అలసిపో తున్నావా? ఈ దినమే నీవు నా యొద్దకు వచ్చి నీ జీవితాన్ని పూర్తిగా నాకు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోగలవా? ప్రపంచంలోని చాలా మంది ప్రజలు నిర్ణయ సందిగ్ధంలో ఉంటున్నారు. అయితే శుభవార్త యేమిటి అంటే ప్రభవు అగ్ని ప్రజలను దర్శిస్తూ ఉంది. ఈ అగ్ని తాకిడి వలన ఎప్పుడూ చూడనంతగా ప్రజలు దేవునిలో నికి మార్చబడుతూ ఉన్నారు. నేను మనసులో చాలా ఉప్పొం గుతున్నాను ఎందుకంటే క్రైస్తవులైన వారు ఎవ్వరితో మాట్లాడినా క్రీస్తురాక సమీపముగా ఉంది అని మాట్లాడు చున్నారు.

ప్రభువుకు ఒక ప్రదర్శన శాల ఉంది. ఇప్పటికే ఆయన పిల్లలను అందులో ఉంచడం జరిగింది, మరియు దేవుని చివరి ఘట్టమును ఈ ప్రపంచము అంతా చూడటానికిగాను తెర తొలగించడానికి సిద్ధంగా ఉంది. ప్రభువు మహిమను ఆయన ప్రత్యక్షతను ఈ ప్రపంచం చూస్తుంది. దేవుడు ఆయన శక్తిని ప్రదర్శించ బోతున్నాడు. అక్కడ గొప్ప ఆనందం ఉంది. ఆయన ప్రభుత్వానికి విధేయత చూపని వారి విషయంలో తండ్రికి విచారము కూడా ఉంది. అలాంటి వారిని ఈ భూమి మీదనుండి తీసి వేసే విషయంలో తండ్రి ఎంతగానో దు:ఖిస్తున్నాడు.

మీకు మరొక లేఖన భాగాన్ని చూపించాలను కుంటున్నాను అది కీర్తనలు 98:1-4 **"(యెహోవా ఆశ్చర్య కార్యములు చేసి యున్నాడు ఆయనను గూర్చి క్రొత్త కీర్తన పాడుడి ఆయన దక్షిణ హస్తము ఆయన పరిశుద్ధ బాహువు ఆయనకు విజయము కలుగజే సియున్నది. 2 యెహోవా తన రక్షణను వెల్లడి చేసి యున్నాడు అన్యజనుల యెదుట తన నీతిని బయలుపరచి యున్నాడు)''** మోషే కాలములో జనముల యెదుట ఇది చూపించ బడింది. క్రీస్తు కాలములో కూడా ఇది చూపించ బడింది. మరొక సారి జనులందరి యెదుట ఆయన రక్షణ, ఆయన రాజ్యము కనుపరచ బడుతుంది. సర్వ సృష్టికి సువార్త ప్రకటించ బడును అటు తరువాత అంతము వచ్చును అని చెప్ప బడింది. **3"(ఇశ్రాయేలు సంతతికి తాను చూపిన కృపా విశ్వాస్యతను ఆయన జ్ఞాపకము చేసికొని యున్నాడు. 3 భూదిగంత నివా సులందరు మన దేవుడు కలు గజేసిన రక్షణను చూచిరి 4 సర్వభూజనులారా, యెహోవా ను బట్టి ఉత్సహించుడి ఆర్భాటముతో సంతోషగానము చేయుడి కీర్తనలు పాడుడి)''** ఇది శుభవార్త. ప్రభువు ప్రతి ఒక్కరిని రాజులుగాను, యాజకులుగాను ఆయన యేర్పాటు చేసుకున్నాడు. రాజు మరియు యాజకుడు బయటకు వెళ్లి లోకస్తులు చేసే పనులు వారు చేయలేరు. ఈ లోకస్తులు మిమ్మును కనిపెడుతూ ఉన్నారు, ప్రభువు మిమ్మును కనిపెడుతున్నాడు, దేవుని కొరకు నమ్మకముగా నిలువ బడిన వారు కూడా మిమ్మును కనిపెడుతూ

ఉన్నారు. ప్రతి దినము మీరు ఎలా నడుస్తున్నారు అనేది వారు చూస్తూ ఉన్నారు. మనము క్రీస్తును గురించి తెలుసుకున్న వారము కాబట్టి మనం తెలుసుకున్న దానిని బట్టి, మనకిచ్చిన బాధ్యతను బట్టి మనం ఆనందించు దాము. ఆయున చేసిన దానిని అంతటిని బట్టి ఆయనకు మహిమ చెల్లిస్తూ ముందుకు సాగిపోదాం. ఆమెన్.

”